ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత

వెలిగండ్ల: ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పించడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎంపీపీ రామన మహాలక్ష్మి అన్నారు. మండలంలోని కంకణంపాడు సచివాలయం పరిధిలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి, ఆదర్శంగా ఉంచాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమన్నారు. ఎంపీడీఓ టి. సుకుమార్, జెడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి, సర్పంచ్ వి.వి మలమ్మ, ఎంపీటీసీ ఆర్ రమణమ్మ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

పీసీపల్లి: ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా జగనన్న సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బొర్రారెడ్డి అన్నారు. మండల పరిధిలోని పెదయిర్లపాడులో నిర్వహించిన వైద్య శిబిరంలో 615 మందిని పరీక్షించి మందులు అందజేశారు. ఎంపీపీ అత్యాల జపన్య, జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకేరెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి, ఎంపీటీసీ మైలా రమణమ్మ, సర్పంచ్ పోలం లక్ష్మీ దేవి, సింగిల్ విండో చైర్మన్ పోలు జయరామిరెడ్డి, సచివాలయం కన్వీనర్ యువ నాయకులు చెన్నారెడ్డి ఓంకారం రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: ప్రజా ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వైద్య రంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని వైస్ ఎంపీపీ రుద్రపాటి శోభ, సర్పంచ్ కలుకూరి దేవకరుణమ్మ అన్నారు. కొండారెడ్డిపల్లి సచివాలయ పరిధిలో కోటతిప్పల ప్రాథమికోన్నత పాఠశాల్లో గ్రామ సర్పంచ్ దేవకరుణమ్మ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య క్యాంపు నిర్వహించారు. 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఎంపీడీఓ కె లలిత, తహసీల్దార్ ఎస్.హరిబాబు, ఈఓఆర్డీ షేక్ షరీఫ్, ఏఓ కృష్ణారావు, వైద్యులు పాల్గొన్నారు.


దూబగుంట్లలో వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ


కంకణంపాడులో వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ రామన మహాలక్ష్మి

పామూరు: జగనన్న ఆరోగ్య సురక్షతో గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని ఎంపీపీ గంగసాని లక్ష్మి, ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు, పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. మండలంలోని దూబగుంట్ల ఎంపీయూపీ పాఠశాలలో గురువారం సర్పంచ్‌లు, కందుల శ్రీకాంత్‌రెడ్డి, యం.జి.రాధాక్రిష్ణల అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. డాక్టర్ విజయ్‌కుమార్, ఫణి, రాఘవేంద్రయ్యలు 452 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీచేశారు. కోఆప్షన్ నాయబ్‌రసూల్, ఈవోఆర్డీ శ్రీనివాసులు, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, రైతువిభాగం మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): ప్రతి ఇంటా సంపూర్ణ ఆరోగ్యమే జగనన్న సురక్ష లక్ష్యమని ఎంపీడీఓ సీహెచ్.రామచంద్రరావు, సర్పంచ్ ముత్యాల భారతిరెడ్డి అన్నారు. మండలంలోని రేగులచలకలో జగనన్న సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ హోమద్యుతి, మహేష్‌లు వైద్య పరీక్షలు నిర్వహించగా ఎంపీడీవో, డాక్టర్, సర్పంచ్‌లు పేషెంట్లకు మందులు పంపిణీచేశారు. నాయకులు ముత్యాల నారాయణరెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కే.దేవకృపావరం, సీహెచ్‌ఓలు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదల పాలిట వరమని ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. మండలంలోని యడవల్లి సచివాలయంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎంపీపీ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీ వట్టి వెళ్ల రంగమ్మ, ఏఓ ఫ్రాన్సిస్‌బాబు, వీర్వో మాధవరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, వట్టివేళ్ల రంగబాబు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సింగరాయకొండ: మండలంలోని కనుమళ్ల గ్రామ సచివాలయం వద్ద గురువారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో 702 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ ధీరేంధర్‌కుమార్ తెలిపారు. వీరిలో 110 మందికి కంటి పరీక్షలు నిర్వహించామన్నారు. ఎంపీడీఓ షేక్ జమీఉల్లా, డాక్టర్ ఉజ్వల, కార్డియాలజిస్టు డాక్టర్ వెంకట్రావు, గైనకాలజిస్టు డాక్టర్ సంపూర్ణ, ఎంపీపీ కట్టా శోభారాణి, సర్పంచ్ మలినేని ఇందిర, కనుమళ్ల పీఏసీఎస్ అధ్యక్షుడు మలినేని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కొండపి(సింగరాయకొండ): కొండపి మండలంలోని పెరిదేపి ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపులో 402 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని డాక్టర్ పి అనూష తెలిపారు. స్పెషలిస్టు డాక్టర్లు దివ్యశ్రీ, ప్రసన్న, లీనా రాఫెల్, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

జరుగుమల్లి: పాలేటిపాడు వైద్య శిబిరాన్ని ఎంపీడీఓ కె.జలజాక్షి పర్యవేక్షించారు. తహసీల్దార్ ఉషారాణి, సర్పంచి కాకర్లమూడి యేహోను, ఎంపీటీసీ కాకర్లమూడి శాంతమ్మ, డాక్టర్లు కంచుకొండ శ్రీధరరెడ్డి, జి.రేష్మి, వెంకటేశ్వర నాయక్, సుధీర్, పి. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

టంగుటూరు: మర్లపాడు వైద్య శిబిరాన్ని ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ పరిశీలించారు. డాక్టర్లు బాలాజీ అశోక్, దివ్యశ్రీ, విజయేంద్ర, సుప్రియ 383 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. తహసీల్దార్ సంజీవరావు, సీహెచ్ఓ మాతయ్య, పంచాయతీ కార్యదర్శి జబీణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


మర్లపాడు జగనన్న ఆరోగ్య సురక్షలో పరీక్షలు చేయుంచుకుంటున్న ఎంపీపీ కోటేశ్వరమ్మ


జరుగుమల్లిలో మందులు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ జలజాక్షి


రేగులచలకలో మెడిసిన్ కిట్లు అందజేస్తున్న ఎంపీడీఓ


కనుమల్ల క్యాంపులో పాల్గొన్న ప్రజలు


కోటతిప్పలలో మందులు తీసుకుంటున్న రోగులు


వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ ప్రకాశం


పెరిదేపిలో జగనన్న ఆరోగ్య సురక్షలో వైద్య సేవలు

క్లుప్తంగా

నేడు మెగా జాబ్‌మేళా

కనిగిరి రూరల్: ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడప్ ఆధ్వర్యంలో స్థానిక జీసీఅండ్ వైపీఎస్ (ఎంఎస్ఎం) డిగ్రీ కళాశాలలో ఈనెల 13న శుక్రవారం మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఎంఎస్ఎం కళాశాల అధినేతలు ఏలూరి సుబ్బారావు, నరేన్, సంస్థ కో ఆర్డినేటర్లు బి. శ్రీనివాస్, ఆర్ బెనర్జీ, ఎస్‌కే బాషా తెలిపారు. గురువారం విలేకర్లతో మాట్లాడారు. జిల్లాలోని అన్ని మండలాలతో పాటు, కనిగిరి ప్రాంత నిరుద్యోగ యువత జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్థానిక ఎంఎస్ఎం డిగ్రీ కళాశాలలో ఉదయం 9 గంటల నుంచి జాబ్‌మేళా ప్రారంభమై 4 గంటల వరకు జరుగుతుందన్నారు. ఈ జాబ్‌మేళాలో 12 రకాల కంపెనీల ప్రతినిధులు హాజరువుతారన్నారు. 18 ఏళ్ల నిండి, 35 ఏళ్ల లోపు ఉన్నవారు, పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లమా, డిగ్రీ, బీటెక్, మరియు ఏదైనా పీజీ చేసిన వారు జాబ్‌మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు 9988853335, 8008986256 నంబర్లను సంప్రదించాలని కోరారు.

కిడ్నీ బాధితునికి రూ.27,500 ఆర్థిక సాయం


నగదును అందజేస్తున్న మానవతా సంస్థ ప్రతినిధులు

కనిగిరి రూరల్: మానవతా సంస్థ ఆధ్వర్యంలో రెండు కిడ్నిలు చెడిపోయి తీవ్ర అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన చంద్రకాంత్‌కు రూ 27,500 నగదు ఆర్థిక సాయాన్ని గురువారం అందచేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా మాట్లాడుతూ మానవతా సంస్థ ఆధ్వర్యంలో సేవాహిత కార్యక్రమాలు చేపట్టడాన్ని కొనియాడారు. ఇస్కాన్ కేంద్ర కమిటీ సభ్యుడు, మానవతా సంస్థ అధ్యక్షుడు గుత్తి శ్రీధర్, డాక్టర్ గురుబ్రహ్మం, విజేత విద్యా సంస్థల అధినేత పసుపులేటి అరుణోధర్, వాగిచర్ల వెంకటేశ్వర్లు, మార్లెళ్ల ఉమాకాంత్, పచ్చవ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రతి బూత్‌లో పార్టీకి మెజార్టీ వచ్చేలా పనిచేయాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో పామూరు మేజర్‌గ్రామ పంచాయతీ, మండలంలోని వెస్ట్ కట్టకింద పల్లి గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, నాయకులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే బుర్రా మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన నవరత్నాల పథకాలతో ప్రతి ఇంట్లో రూ.లక్ష నుంచి రూ.20 లక్షల వరకు లబ్ది చేకూరినట్లు వెల్లడించారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, గృహ సారథులు సమష్టిగా, సమన్వయంగా పనిచేసి అన్ని గ్రామాల్లో మెజార్టీ వచ్చేలా పనిచేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రణాళికాబద్ధంగా పనిచేసి వైఎస్సార్ సీపీకి అత్యధిక మెజార్టీ తేవాలని పిలుపునిచ్చారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పామూరు ఉప సర్పంచ్ యాదాల సాయి, ఎంపీటీసీలు బుజ్జి, రవి, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ సంస్కరణలు భారం

సింగరాయకొండ: విద్యుత్ సంస్కరణలు ప్రజలకు భారంగా మారాయని, ప్రజలపై భారం తగ్గించాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ సెంటర్లో వామపక్షాలు నిరసన కార్యక్రమం నిర్వహించాయి. విద్యుత్ సంస్కరణలపై ఓపెన్ బ్యాలెట్ నిర్వహించారు.

మెనూ తప్పనిసరిగా అమలు చేయాలి

- మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్


ఎండీఎంను పరిశీలిస్తున్న చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి రూరల్: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థులకు మెనూ ప్రకారం, నాణ్యతతో అందించాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో ఎండీఎంను గురువారం చైర్మన్ గఫార్ పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పౌష్టికాహారాన్ని అందించాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్దేశమన్నారు. ప్రభుత్వపాఠశాలల్లో హాజరు శాతం పూర్తి స్థాయిలో పెంచేందుకే ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం కె.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ వివరించండి

- అభివృద్ధి, సంక్షేమ పాలన కోసమే రాష్ట్రానికి మళ్లీ జగన్ కావాలి
- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

పామూరు: రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పాలన కోసమే ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డే కావాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. సీఎస్‌పురంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య అధ్యక్షతన ఎందుకు ఆంధ్రాకు వైఎస్.జగన్ కావాలి కార్యక్రమం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు ప్రజాసంకల్ప పాదయాత్రలో ఇచ్చిన హామీలతోపాటు ఎన్నికల మేనిఫెస్టోను సైతం 95 శాతానికి పైగా అమలుచేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఎన్నడూ లేనివిధంగా వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులుతెచ్చి ఇంటివద్దకే కార్పొరేట్ వైద్యసేవలు అందిస్తున్న ఏకైక సీఎం జగన్మోహన్ రెడ్డి మాత్రమేనన్నారు. సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ ద్వారా పాలనను ప్రజలవద్దకు తెచ్చి జాతిపిత మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌లు కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని నెరవేర్చారన్నారు. ఎన్నికల సమయంలో టీడీపీ నాయకుల మాయదారి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో ఆధారాలతో పట్టుబడి నేడు చంద్రబాబు జైలుశిక్ష అనుభవిస్తున్నారని, ఎంతటివారైనా చట్టం దృష్టిలో ఒక్కటేనని తగిన శిక్ష అనుభవించక తప్పదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను, చేసిన అభివృద్ధిని నాయకులు, ప్రజాప్రతినిధులు, గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లు ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలన్నారు. జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు మేడెబోయిన ఆటేలయ్య, పార్టీ సీనియర్ నాయకులు అంబాల చినవెంకటరెడ్డి, రంగనాయకులురెడ్డి, సిద్ధురమణారెడ్డి, బొర్రాజు రమణయ్య, సంగిశెట్టి వాసు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.


సీఎస్‌పురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

గ్రామాలకు అవసరమైన పనులు చేపట్టాలి

వెలిగండ్ల: గ్రామాల్లో అవసరమైన పనులను గుర్తించి ప్రణాళికలు రూపొందించాలని క్వాలిటీ కంట్రోల్ సీనియర్ జిల్లా అధికారి ఎస్ శాంతారావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశం హాలులో గురువారం ఉపాధి సిబ్బంది, ఇంజినీరింగ్ సిబ్బంది, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలిగండ్ల, హనుమంతునిపాడు మండలాలకు సంబంధించి అధికారులంతా కలిసి గ్రామాల్లో పర్యటించాలన్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనుల కోసం ప్రణాళిక తయారు చేయాలన్నారు. రైతు పొలాల చుట్టూ కట్టలు ఏర్పాటు, ఫారమ్ పాండ్స్, ఇళ్ల ముందు ఇంకుడు గుంతలు, కొండలపై కందకాలు తీయడం తదితర పనులు గుర్తించాలన్నారు. గ్రామాల స్థితిగతులను తెలుసుకొని వాటికి అనుగుణంగా పనులు గుర్తించాలన్నారు. ప్రతి జాబ్ కార్డుదారులకు 100 రోజులు పనికల్పించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఎంపీడీఓ టి.సుకుమార్, వెలిగండ్ల, హనుమంతునిపాడు ఏపీఓలు సుబ్బారావు, వెంకటేశ్వర్లు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న క్వాలిటీ కంట్రోల్ సీనియర్ జిల్లా అధికారి శాంతారావు

అమరవీరుల త్యాగఫలమే స్వాతంత్య్ర ఫలాలు

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: ఎందరో అమరవీరుల, మహానీయుల త్యాగఫలమే నేటి దేశ స్వాతంత్ర్యమని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్, మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పులివెంకటరెడ్డి పార్క్ వద్ద జరిగిన అమృత్ కలశ యాత్రను ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ మహానీయుల త్యాగల ఫలితమే నేటి స్వాతంత్ర్య ఫలాలని కొనియాడారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, కమిషనర్ డీవీఎస్ నారాయణరావు , ఎంపీపీ దంతులూరి ప్రకాశం, వైస్ చైర్మన్‌లు పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, ఆర్ మాణిక్యరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, చింతంగుంట్ల సాల్మన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

పీసీపల్లి: ప్రతి ఒక్కరూ దేశ సమగ్రతకు తోడ్పడాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గోపవరపు బొర్రారెడ్డి అన్నారు. గురువారం పెదయిర్లపాడులో ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా తొలుత ఎన్‌సీసీ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. దేశ నాయకుల వేషధారణలతో విద్యార్థులు అలరించారు. ఎంపీపీ అత్యాల జపన్య, జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకేరెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి, ఎంపీటీసీ మైలా రమణమ్మ, సర్పంచ్ పోలం లక్ష్మీదేవి, సింగిల్ విండో చైర్మన్ పోలు జయరామ్మిరెడ్డి, చెన్నారెడ్డి ఓంకారంరెడ్డి, అలవల నరసింహారెడ్డి పాల్గొన్నారు.


అమృత్ కలశయాత్ర ర్యాలీలో ఎమ్మెల్యే బుర్రా

ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

హనుమంతునిపాడు: అర్హులందరికీ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మండలంలోని సీతారాంపురం సచివాలయ పరిధిలోని దొడ్డిచింతలలో గ్రామ కన్వీనర్ కోటపాటి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాములవారి గుడి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి బుక్‌లెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో చక్కని సంక్షేమ పాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎంపీపీ గాయం సావిత్రి, మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, వైఎస్ ఎంపీపీ రుద్రపాటి శోభ, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్ణారెడ్డి, రైతు సంఘ అధ్యక్షుడు సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


దొడ్డిచింతలలో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా

క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ


బాల్‌బ్యాడ్మింటన్ జట్టుతో పాఠశాల ఉపాధ్యాయులు

టంగుటూరు/జరుగుమల్లి/మద్దిపూడి: స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఆలకూరపాడు జెడ్పీ హైస్కూల్‌కు చెందిన యు.ఫణీంద్ర, కార్తికేయ ఎంపికై నట్లు హెచ్ఎం వాకా వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. అలాగే ఎస్‌జీఎఫ్ జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు అండర్–17 విభాగంలో సుదర్శి పూజిత ఎంపికైనట్లు పేర్కొన్నారు. విద్యార్థులను హెచ్ఎంతో పాటు పీడీ వెంకట్రావు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. మద్దిపూడి మండలంలోని గార్లపేట జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని గంగిరెడ్డి పావని, జరుగుమల్లి మండలం కామేపల్లి జెడ్పీ హైస్కూల్ విద్యార్థి శివప్రసాద్ ఎస్‌జీఎఫ్ అండర్–14 కబడ్డీ జిల్లా జట్టుకు ఎంపికైనట్లు హెచ్ఎంలు శ్రీరామ్ మురళి, అనురాధ తెలిపారు. పీడీలు రమాదేవి, కోటేశ్వరరావు, స్థానిక ప్రజాప్రతినిధులు అభినందించారు.

బాల్ బ్యాడ్మింటన్ జట్టు ఎంపిక

జరుగుమల్లి: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ప్రకాశం జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ అండర్–14, అండర్–17 బాల బాలికల జట్టును చిరికూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం ఎంపిక చేశారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి 320 మంది బాలబాలికలు పోటీల్లో పాల్గొనగా 40 మందిని ఎంపిక చేసినట్లు హెచ్ఎం డి.అనూరాధ తెలిపారు. కావలి జవహర్ బారతి కళాశాల వ్యాయామ విభాగ ప్రొఫెసర్ రాయి మాల్యాద్రి, ఎంఈఓ నాగేంద్రవదన్, పీఈటీ అసోసియేషన్ సెక్రటరీ వై.శీనయ్య, అధ్యక్షులు చిరంజీవ రెడ్డి, పీఈటీ కె.మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

క్వాలిటీ కంట్రోల్ టీమ్ పరిశీలన

ఉలవపాడు: నాడు–నేడు ద్వారా జరుగుతున్న పనులను క్వాలిటీ కంట్రోల్ టీమ్ అధికారులు గురువారం తనిఖీ చేశారు. అమరావతి నుంచి వచ్చిన టీమ్ అధికారులు కరేడులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఆకుతోట సంఘం ఎలిమెంటరీ పాఠశాల, ఉలవపాడు ప్రభుత్వ ఉన్నతపాఠశాల, థెన్‌హెచ్‌పీ పాఠశాల, కరేడు గిరిజన గురుకుల విద్యాలయం, కరేడు కస్తూర్బా బాలికల విద్యాలయంలో జరుగుతున్న పనుల నాణ్యతను పరిశీలించారు.

టంగుటూరులో అమృత కలశ యాత్ర

టంగుటూరు: స్థానికమండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రత్నజ్యోతి ఆధ్వర్యంలో అమృత కలశ మహోత్సవం గురువారం నిర్వహించారు. ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ, ప్రత్యేక అధికారి, డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. 18 గ్రామాల నుంచి వచ్చిన మట్టితో ఏర్పాటు చేసిన అమృత కలశాన్ని ఊరేగించారు. టంగుటూరు, జమ్ములపాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు దేశ భక్తి గీతాలకు నృత్యాలు చేశారు. కార్యక్రమంలో మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


టంగుటూరులో కలశం నింపుతున్న డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు

బింగినపల్లి చెరువు పరిశీలన

సింగరాయకొండ: బింగినపల్లి చెరువుకు ఆక్వా కంపెనీల నుంచి కలుషిత నీరు వస్తోందని ఇటీవల సింగరాయకొండలో కలెక్టర్ దినేష్‌కుమార్‌కు గ్రామస్తులు ఇచ్చిన అర్జీపై గురువారం తహసీల్దార్ సీహెచ్ ఉష ఆధ్వర్యంలో అధికారుల బృందం చెరువును, పరిసర ప్రాంతాలను పరిశీలించింది. తొలుత ఆక్వా కంపెనీలను, అనంతరం చెరువు ప్రాంతాన్ని పరిశీలించారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. నీటి శాంపిళ్లపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇచ్చే నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, మత్స్యశాఖాధికారి ఎస్వీఎస్ వర్షిణి, సర్వేయర్ బ్రహ్మం, ఇరిగేషన్ సిబ్బంది మస్తాన్ పాల్గొన్నారు.


బింగినపల్లి చెరువు వద్ద స్థానికులతో మాట్లాడుతున్న తహసీల్దార్ ఉష

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

కందుకూరు: పట్టణంలోని కోటారెడ్డినగర్ అర్బన్ హెల్త్ ప్రైమరీ కేంద్రంలో శుక్రవారం ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్ తెలిపారు. 5,6,17 సచివాలయాల పరిధిలోని ప్రజలు ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొనవచ్చునని, ఇప్పటికే ఆయా ప్రాంతంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలను గుర్తించి వారికి టోకెన్స్ జారీ చేశామన్నారు. ఎవరికైనా టోకెన్ జారీ చేయకపోయినా నేరుగా నేడు జరిగే ఆరోగ్య క్యాంపుకు వచ్చి పరీక్షలు చేయించుకుని తగిన చికిత్స పొందవచ్చన్నారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి హాజరవుతారని చెప్పారు. ఆయా ప్రాంతాల్లోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.